# వద్దు...నన్ను వొదలొద్దు...

- కె.నారాయణరావ్

నేను పయటేసినప్పటి నుంచీ మొగుడంటే ఇలా ఉండాలీ అని కలలు కనేదాన్ని. ఎత్తయిన భుజాలు, లావుగా, పొడుగ్గా, హుందాగా, జంటిల్‌మెన్‌లా... అంతెందుకు యద్దనపూడి హీరోలా ఉండాలనుకునేదాన్ని. నిజానికి మగాళ్ళకి అందమేమిటి? వాళ్ళ వ్యక్తిత్వమే ఓ అందం. అందమైన మనసు, భార్యని బాగా చూసుకునే అల వాటు వున్న ప్రతి మగాడూ హీరోనే. చదివిన నవలల ప్రభావంవల్లనయితేనేమి, చూసిన సినిమాల ప్రభావంవల్లనయితేనేమి మొగుడంటే... ఇలా ఉండాలి అని ఫిక్స యిపోయాను.

కాలేజీ రోజుల్లోకి వచ్చాను కానీ అలాంటి మగాడె వరూ నాకు కనబడలేదు. ఆకతాయిగా ప్రేమించా నని లవ్ లెటర్స్ ఇచ్చారు. ఐ లవ్ యూ అని క్యాజు వల్‌గా చెప్పారేగానీ సిన్సియర్‌గా, హుందాగా నాకె వరూ తటస్థపడలేదు. అది నా అందంలోని లోప మేమో అనుకోవడానికి నేనేమీ అనాకారిని కాదు. చూడముచ్చటగా, ముద్దుగా, బొద్దుగా, పుష్టిగా ఉంటాను. అది నా అభిప్రాయం మాత్రమేకాదు, నా ఫ్రెండ్స్ కూడా అంటూంటారు.

అందుకే నాకు గర్వం కూడా. ఎప్పటికైనా యద్దన పూడి రాజశేఖర్ లాంటి హీరో రాకపోతాడా అని.

బట్... కథలు వేరు, జీవితాలు వేరు. మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన నేను అంత హైక్లాస్ మొగుడ్ని ఎక్స్‌పెక్ట్ చేయడం తప్పేనేమో! ఎన్నో సంబంధాలు వచ్చి వెళ్తున్నాయి. అప్పటికే అక్కలిద్దరి పెళ్ళిళ్ళకి పున్న ఆస్తి కాస్తా హారతి కర్పూరం కాగా మిగిలింది కొద్దిపాటి పొలం మాత్రమే. అందుకే శ్రీధర్‌ని పెళ్లి చేసుకొమ్మని ఇంట్లో గొడవ. శ్రీధర్ ఓ మామూలు గుమాస్తా. కంప్యూటర్స్‌లో అక్కౌంట్స్ చూసుకునే ఓ క్లర్క్ మాత్రమే. ఏ కంప్యూటర్ ఇంజనీర్‌నో, ఎమ్ బిఏ చేసిన మేనేజింగ్ డైరెక్టర్నో భర్తగా ఊహించు కున్న నాకు శ్రీధర్‌కి నేను నచ్చానని తెలియడంతో బోల్డంత డిసప్పాయింట్ అయిపోయాను.

ఇంట్లో అందరికీ శ్రీధర్ నచ్చాడు. అవును... ఎందుకు నచ్చడు కట్నం పాతికవేలు చాలన్నాడు. లాంఛనాలు అక్కర్లేదన్నాడు. పైగా పెళ్లి సింపుల్‌గా చేయమన్నాడు. అలకపాన్పుపైన అసలు అలగన న్నాడు. ఇవన్నీ ఇంట్లో వాళ్లందరికీ విపరీతంగా నచ్చేసాయి.

కానీ నాకు... నల్లని అతని రూపు, ముఖంపై స్ఫోటకం మచ్చలు, ముప్పయి కూడా దాటకుండానే వచ్చేసిన బాల్డ్‌హెయిర్... అవేవీ నచ్చలేదు నాకు.

ఎలాంటి హీరో భర్తగా కావాలనుకున్నాను? మరి ఇలాంటి వ్యక్తితో జీవితాంతం... ఎలా?

నా ఆలోచనలు ఇలా కొనసాగుతుండగానే ముహూర్తాలు పెట్టేయడం, మూడుముళ్ళు వేసే యడం కూడా అయిపోయింది.

అదే నేను జీర్ణించుకోలేకపోతున్నాను.

నిశ్శబ్దంగా కళ్ళు మూసుకున్నాను. కళ్లల్లో నుండి నీటి చుక్కలు రాలిపడుతున్నాయి నాకు తోడున్నా నంటూ.

★★★

ఆ రోజే శోభనం!

ప్రతీ ఆడపిల్లా కోటి కోరికలతో, ఆశలతో ఆ గది లోకి అడుగుపెడుతుంది. కానీ... నేను...!

ఓ జీవచ్ఛవంలా, నిర్లిప్తంగా, నిస్సహాయంగా...

అతన్ని చూస్తుంటేనే నాకు వంటిపైన తేళ్ళు జెర్రెలు పాకుతున్న ఫీలింగ్. అతని టచ్‌ని ఎలా భరించాలి? ఏ వంకతో అతన్ని కాదనాలి?

పెదవి కొరుకుతూ నిలబడిపోయాను.

"అక్కడే ఆగిపోయావేం... రా పావనీ..." అని పిల వడంతో ఆశ్చర్యంగా అతనివైపు చూసాను.

నా ఆశ్చర్యానికి కారణం అతని గొంతు.

ఎంత చక్కగా, గంభీరంగా, హుందాగా, లవ్లీగా ఉంది. అసలు ఈ గొంతు అతనిదేనా అన్న అపన మ్మకం నాలో!

"ఏంటీ...ఆశ్చర్యం?" అన్నాడతను నవ్వుతూ.

"మీ గొంతు..."

"ఆ...నా గొంతు!"

"ఇంత అందంగా వుంటుందా?"

"ఓ...అదా! ఇంతవరకూ నా మాటలు వినలేదు కదూ నువ్వు. అంత నచ్చిందా?" నా చేతి... చేతిలోకి తీసుకుంటూ అన్నాడు.

"ఊ!" అన్నట్టు తలూపాను.

"కొంపదీసి నా గొంతు నచ్చింది కానీ నేను... లేదా ఏమిటి?" అన్నాడు నవ్వుతూ.

తడబడ్డాను "కాదు...కాదు" అంటూ.

"ఊరికే అన్నానులే. నచ్చకపోతే పెళ్లెందుకు చే... కుంటావు" అన్నాడు నన్ను దగ్గరకు లాక్కుంటూ.

బలవంతంగా కళ్లు మూసుకున్నాను.

అతను సిగ్గుతో అనుకున్నాడు కాబోలు.

లైట్ ఆఫ్ చేసాడు. నేను అతని కౌగిలిలో ము... చుకుపోతున్నాను. బలవంతంగా ఓ పువ్వుని వి... కునేలా చేయాలని చూస్తే అందంగా ఉండ... దానంతట అదే విచ్చుకోవాలి. లేలేత సూర్య కి... ణాలు పువ్వుపై పడి అంతకుముందే పడిన మం... బిందువులను సుతారంగా పక్కకుతోసి సహజ... ప్రకృతి పరవశించేలా ముగ్ధ మనోహరంగా విచ్చు... వాలి. అప్పుడే రోజా పువ్వు అయినా, మలయ... రుతంలాంటి ఆడదాని హృదయమం... అందంగా వుంటుంది. కానీ ఇప్పుడు...!

జరగాల్సింది నాకు యాంత్రికంగా, ఆయ... క్యాజువల్‌గా జరిగిపోయింది.

★★★

మరునాడే కాపురానికి హైదరాబాద్ తీసుకువచ్చే... సాడు శ్రీధర్. మా కాపురం అమీర్‌పేటలోని ఓ... ప్లాట్‌లో మొదలయింది. ఎన్ని సౌకర్యాలున్నా మ... సులో ఏదో అసంతృప్తి.

అన్నీ బావున్నాయి. శ్రీధర్ అందంగా ఉంటే ఎం... బావుండును. అదొక్కటే నాకు మనసులో బాధ.

ఆఫీసు నుండి వచ్చేటప్పుడు రోజూ సన్న... జులో, మల్లెలో తీసుకువచ్చేవాడు శ్రీధర్.

నాలుగురోజులకు ఒకసారి స్వీట్స్... వారాని... సినిమా... నెలకో కొత్త చీర.

ఇలా సాగిపోతోంది కాపురం.

ఆయన గొంతు మాత్రం ఎంతో మధుర... ఉండేది. ఆయన్ని చూడకుండా గొంతు మా... వినేవాళ్ళకు... ఓ హైరేంజ్ ఎక్స్‌పెక్టేషన్స్ ఉండా... అది మాత్రం నిజం. రోజుకొకసారయినా ఆ... నుండి ఫోన్ చేసేవాడు శ్రీధర్. ఫోన్‌లో గొంతు ఎం... బాగుండేదో... మృదువుగా, మధురంగా.

★★★

ఓరోజు ఆఫీసు నుండి రావడంతోనే ఓ ... న్యూస్ చెప్పాడు శ్రీధర్.

"పావనీ! మా ఫ్రెండ్స్ ఎవరో టీవీ సీరియల్ ... న్నారట. ఆ హీరోకి డబ్బింగ్ చెప్పే అవకాశం ... ఇచ్చాడు. రెమ్యునరేషన్ కూడా ఇస్తారుట" ఆ... దంగా అతను చెప్తుంటే...

"ఊ... ఏదో హీరో అవకాశం వచ్చినట్టు సం... డతారేంటి?" అన్నాను ఈసడిస్తూ.

అతను క్షణం తెల్లబోయి మరుక్షణం నవ్వుతూ "నాకెవరిస్తారోయ్ హీరో వేషం. వచ్చింది వినియో గించుకోవాలి. ఇకనుండి డబ్బింగ్‌కి వచ్చిన డబ్బు లతో ఓ నెక్లెస్ చేయిస్తా'' అన్నాడు హుషారుగా.

ఆఖరి మాటకు మాత్రం నాకు సంతోషం అనిపిం చింది.

★★★

ఆ రోజు ఆదివారం. శ్రీధర్ ఇప్పుడు డబ్బింగ్‌లో బిజీ అయిపోయాడు. ఆదివారం కూడా ఖాళీ ఉండ డంలేదు. సంపాదన ఎక్కువయింది.

సాయంత్రం నాలుగయింది.

ఏమీ తోచడంలేదు. కాసేపు పత్రి కలు తిరగేసాను. అనాసక్తిగా టీవీ ఆన్ చేసాను. 'ఆట కావాలా... పాట కావాలా' ప్రోగ్రామ్ వస్తోంది.

రాజశేఖర్, జీవిత మాట్లాడుతు న్నారు.



కుతూహలంగా వినసాగాను.

ఎవరో ఫోన్‌లో అడుగుతున్నారు...

"సార్! మీరింత బావుంటారుకదా! మీ గొంతేంటి సార్ ఇలా వుంది?''

నేను ఆసక్తిగా వినసాగాను.

"బాబూ! నా గొంతు ఇంతే. నా మాట ఇంతే. నిజంగా వింటే భయపడుతున్నారు కదూ'' అన్నాడు.

"మరి ఈ విషయంలో జీవితగారి అభిప్రాయం ఏమిటి సార్?''

"ఆవిడ్నే అడగండి. ఇక్కడే ఉందిగా?'' అన్నాడు రాజశేఖర్.

"ఏముంది, గొంతు ఎలా వుంటేనేం, మనిషి మంచివాడు కనుక ఎడ్జస్టయిపోతున్నా'' అంది నవ్వుతూ జీవిత.

నాలో ఆశ్చర్యం, ఆసక్తి! నిజమా అన్న ఫీలింగ్!

తన భర్త హీరో కావచ్చు. నిజ జీవితంలో జీవిత ఓ మామూలు ఆడది, ఇల్లాలు. భర్త గొంతుకకి ఎడ్జస్ట్ అవుతోంది. మరి తను?

నాలో తెలియకుండానే బాధ. తనకేమిటి? ప్రేమగా చూసుకునే భర్త, ఏ లోటూ లేకుండా చూసుకునే ఆప్యాయత, అనురాగం... ఇవన్నీ...

భర్త అందంగా ఉంటే మాత్రం అందుతాయని నమ్మకం ఏమిటి? నా ఆలోచనలు నాకు నచ్చాయి.

ఎస్! మనిషి మారడానికి సంవత్సరాలు, నెలలు అక్కర్లేదు. ఒక సంఘటన చాలు. చిన్న లాజిక్ చాలు. ఇప్పుడు నాకు తృప్తిగా అనిపించింది.

మా సంసారంలో లోపం నాదేనని తెలిసింది.

ఇప్పుడు శ్రీధర్ ఉన్నతంగా, అందంగా, హుందాగా కనిపిస్తున్నాడు ఎదురుగా ఫోటోలో.

నా తప్పు నాకు తెలిసింది.

అది నాకు చెప్పలేనంత సంతోషాన్నిచ్చింది.

వెంటనే శ్రీధర్‌కి ఫోన్‌చేసి త్వరగా రమ్మనాలని అని పించింది. ఇంతలో ఫోన్ మోగింది. వెళ్లి తీసాను.

"హలో... నేను పావనీ! పావుగంటలో వచ్చే స్తున్నా. తయారుగా ఉండు. పిక్చర్‌కి వెళదాం'' అన్నాడు శ్రీధర్.

నాలో ఉద్వేగం.

"ఇప్పుడు సినిమాకెందుకు? హాయిగా ఇంట్లో కబుర్లు చెప్పుకుందాం'' అన్నాను సంతోషంగా.

"నిజంగానా?'' అపనమ్మకంగా అడిగాడు.

"అవును. మీరు త్వరగా వచ్చేయండి.''

"తప్పకుండా. అన్నట్టు వచ్చేటప్పుడు ఏం తేవాలి?''

"మీ ఇష్టం'' సిగ్గుగా అన్నాను.

"ఫ్రూట్స్, స్వీట్స్, ఫ్లవర్స్...'' కొంటెగా నవ్వు విని పించింది.

"చాల్చాలు'' అన్నాను తృప్తిగా. ఫోన్ పెట్టేసాడు.

శ్రీధర్ రాగానే చెప్పాలి 'నన్నెప్పటికీ వొదలొద్దని' అనుకున్నాను మనస్ఫూర్తిగా.

★